https://epaper.agranetha.com
RNI NO : TELTEL/2015/66279





# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 127 పేజీలు : 6 వెల: రూ : 2 ఆదివారం, 14 జులై 2024


# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

## త్వరలోనే జాబ్ క్యాలెండర్..

## సీఎం రేవంత్ రెడ్డి.



గ్రూప్ 1 ఫైనల్స్‌కు 1:50కి బదులుగా 1:100 పద్ధతిని అనుసరించాలని కొందరు కోరుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నోటిఫికేషన్‌లో చెప్పిన దానికి భిన్నంగా వ్యవహరిస్తే.. కోర్టులు వెంటనే ఆ ప్రక్రియను నిలిపేస్తాయంటూ పేర్కొన్నారు. దీంతో మళ్లీ గ్రూప్ 1 పరీక్షలు వాయిదా పడతాయని సీఎం రేవంత్ వివరించారు. డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని కోరే వారిలో రాజకీయ నిరుద్యోగులు, కోచింగ్ సెంటర్ యజమానులే ఎక్కువగా ఉన్నారని సీఎం రేవంత్ విమర్శించారు. ఇటీవల దీనిపై దీక్ష చేసిన ముగ్గురిలో ఎవరూ పరీక్ష రాసే వారు లేరన్నారు. త్వరలోనే అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని సీఎం రేవంత్ అన్నారు. మార్చి చివర్లో ఖాళీ వివరాలు తెప్పిస్తామని.. జూన్ 2న నోటిఫికేషన్ ఇచ్చి.. డిసెంబర్ 9 నాటికి ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు. ఈ విధానానికి చట్టబద్ధత కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. %యూరాజ% సభ్యుల ఎంపిక విషయంలో గతంలో అవలంభించిన విధానాలను సీఎం రేవంత్ తప్పుబట్టారు. గతంలో %యూరాజ% సభ్యుల ఎంపిక సరిగ్గా జరగలేదని.. అర్హత లేని వారికి %యూరాజ%లో చోటు కల్పించారని ఆరోపించారు.

## వైభవంగా అనంత్ -రాధికా వివాహం..

### అతిథులతో కలిసి ఆడిపాడిన అంబానీ ఫ్యామిలీ.



అగ్రనేత న్యూస్ : ప్రపంచ స్థాయి అతిథులు, దేశ సెలబ్రిటీల మధ్య అనంత్ అంబానీ – రాధికా మర్చంట్‌ల వివాహం శుక్రవారం రాత్రి అత్యంత ఆడంబరంగా జరిగింది. కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖుల నడుమ అనంత్ అంబానీ.. రాధికా మర్చంట్ మెడలో మూడు ముళ్లు వేశారు. వచ్చిన అతిథులంతా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రముఖులంతా ఆడి, పాడి.. అంబానీ ఇంట వేడుకలో మరింత ఆనందోత్సవాలను నింపారు. తమిళ నటుడు రజనీకాంత్‌తో పాటు పలువురు నటులు డ్యాన్స్ చేసి అందరిలో హుషారు నింపారు.

## వచ్చే నాలుగు రోజులు భారీ వర్షాలు.

అగ్రనేత న్యూస్: పశ్చిమమధ్య బంగాళాఖాతం ఆనుకుని కోస్తాంధ్ర తీర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో ఆదివారం, సోమవారం అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు, మంగళ, బుధవారాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల యంత్రాంగాన్ని ఇప్పటికే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించామని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అత్యవసర సహాయక చర్యల కోసం విపత్తుల నిర్వహణ సంస్థలో 24గంటలు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్లు 1070, 112, 18004250101 సంప్రదించాలన్నారు. ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు–గొర్రెల కాపరులు చెట్ల క్రింద, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు.

## డ్రగ్స్ నిర్మూలనపై సీరియస్‌గా దృష్టి సారించాలి : సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్ ,అగ్రనేత : డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాలి.. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎవరికి వారు సీరియస్‌గా దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జేఎన్టీయూలో స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరించుకుంటే దుష్ఫలితాలను నివారించుకోవచ్చు అని సీఎం తెలిపారు. సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణంగా మారింది. పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచితే చాలా సమస్యలను నివారించవచ్చు. కుటుంబ వ్యవస్థ విచిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలను కారణం. చిన్నారుల మానసిక దృఢత్వానికి ఉమ్మడి కుటుంబం తోడ్పడుతుంది. పిల్లలను మానసికంగా సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. ఇందు

తరువాయి 3 లో...

# అనంత్ రాధికా శుభ్ ఆశీర్వాద్ ఫంక్షన్..

## హాజరైన ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం



ప్రపంచ స్థాయి అతిథులు, దేశ సెలబ్రిటీల మధ్య అనంత్ అంబానీ %–% రాధికా మర్చంట్‌ల వివాహం శుక్రవారం రాత్రి అత్యంత ఆడంబరంగా జరిగిన విషయం తెలిసిందే. కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖుల నడుమ అనంత్ అంబానీ.. రాధికా మర్చంట్ మెడలో మూడు ముళ్లు వేశారు. శుక్రవారం వివాహ మహోత్సవం పూర్తికావడంతో ఇవాళ 'శుభ్ ఆశీర్వాద్ ఫంక్షన్' పేరుతో వెడ్డింగ్ రిసెప్షన్ నిర్వహిస్తున్నారు. కల్యాణ మహోత్సవం జరిగిన 'జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్'లోనే ఈ వెడ్డింగ్ రిసెప్షన్ కూడా జరుగుతోంది. ఈ రిసెప్షన్‌కు పలు రంగాలకు చెందిన ప్రముఖులు విచ్చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన భార్య భువనేశ్వరి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టాలీవుడ్ హీరో రామ్‌చరణ్, ఆయన భార్య ఉపాసన, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు తదితరులు హాజరై అనంత్ %–% రాధికా దంపతులను ఆశీర్వదించారు.

## నిరుపేద కుటుంబానికి

### 11 రోజులకే సొంతింటి కల సాకారం



అగ్రనేత న్యూస్, ఆంధ్ర ప్రదేశ్ : చంద్రబాబు మాట అంటే మాటే..! ఓ పేదింటి వ్యక్తికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారాయన. ఎన్నికల హామీలను అత్యంత వేగవంతంగా అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు తాను వ్యక్తిగతంగా ఇచ్చిన హామీలపై సైతం అంతే వేగంగా స్పందిస్తున్నారు. ఓ నిరుపేద కుటుంబానికి సొంతిల్లు కట్టిస్తానని మాటిచ్చి.. రెండు వారాలు తిరక్కుండానే ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేయించి మాట నిలబెట్టుకున్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీని సీఎం చంద్రబాబు గుంటూరుజిల్లా తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలోని ఎస్టీ కాలనీ నుంచి జూలై1వ తేదీన ప్రారంభించారు. పెనుమాక ఎస్టీ కాలనీలో నివాసం వుంటున్న బాణావత్ పాములు నాయక్ ఇంటికి వెళ్లి వృద్ధాప్య పింఛన్, ఆయన కుమార్తెకు వితంతు పింఛన్, భార్యకు రాజధాని పింఛన్‌ను స్వయంగా అందజేశారు చంద్రబాబు. అనంతరం గుడిసెలో ఎందుకు ఉంటున్నారని వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని తమకు ఇల్లు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబును కోరారు నాయక్. వెంటనే స్పందించిన చంద్రబాబు అప్పటికప్పుడు ఇల్లు మంజూరు చేశారు. సరిగ్గా 11 రోజులకే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. సొంతింటి నిర్మాణానికి పాములు నాయక్ దంపతులు శంకుస్థాపన చేశారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన పద్మశాలి టౌన్ షిప్ నూతన కార్యవర్గం





కాప్రా , జూలై 13 ( అగ్రనేత ):శ్రీ భావనఋషి వెల్ఫేర్ అసోవియేషన్ పద్మశాలి టౌన్ షిప్ నూతనంగా బాలట్ పద్ధతి ద్వారా ఎన్నికైన ప్యానెల్ సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీ లో ఉన్న పారిశుధ్య సమస్యలు, స్ట్రీట్ లైట్, సెంట్రల్ లైటింగ్ సమస్యలపై విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే తక్షణం స్పదించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాలనీ సంక్షేమానికై తాము ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి , మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, టౌన్ షిప్ ప్రెసిడెంట్ ఎం. నరేంద్ర రెడ్డి, హెూనరరీ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాము, జనరల్ సెక్రటరీ నామాల సుగుణేశ్వర్, ట్రెజరర్ సదానందం గౌడ్,మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ లత నర్సింహ, శివా రెడ్డి కుమార స్వామి, పరమేశ్ , అఖిల్ రామన్న అంద్రూస్ శ్రావణ్ రవి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ను కలిసిన భగాయత్ అసోసియేషన్ ప్రతినిధులు





ఉప్పల్, జూలై 13 (అగ్రనేత ): ఉప్పల్ భగాయత్ లేఅవుట్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ భగాయత్ లే అవుట్ లో సమస్యల గురించి హెచ్ఎండిఏ దగ్గర ప్రస్తావించిన వారు లేఔట్ ఫైల్ ను జిహెచ్ఎంసికి అందజేశామని మీరు జిహెచ్ఎంసి వద్దకు వెళ్లాలని చెబుతున్నారని, స్థానిక ఉప్పల్ జిహెచ్ఎంసి దగ్గరికి వెళ్తే ఇంకా తాము లేఅవుట్ హ్యాండోవర్ చేసుకోలేదని చెప్తున్నారని జెడ్సి కి తెలియజేశారు. జోనల్ కమిషనర్ స్పందించి హెచ్ఎండి అధికారులకు ఫోన్ చేసి మాట్లాడినారు. లేఔట్ ఫైల్ ప్రతిపాదన పరిశీలించి త్వరలో సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు.

అదేవిధంగా జెడ్ సి. హేమంత్ కేశవ్ పటేల్ కు లేఅవుట్లో నెలకొన్నటువంటి పలు సమస్యలను అసోసియేషన్ కన్వీనర్ మేకల మాసూదన్ రెడ్డి వివరించారు. లేఔట్ లో ఇల్లు నిర్మించుకునే వారి దగ్గర నుంచి హౌస్ పర్మిషన్ టాక్స్, మున్సిపల్ టాక్స్, వసూలు చేసస్తున్నారని, పారిశుద్ధ్య పనులు మాత్రం చేయట్లేదని,రోడ్లపై, ఎక్కడి చెత్త అక్కడే కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన పట్టించుకోవడం లేదని తెలియజేశారు. వీధి దీపాలు లేకుండా రాత్రిపూట రోడ్లన్నీ నిర్మానుషంగా, భయానకంగా, ఉన్నాయని, డ్రైనేజ్ అవుట్లెట్ లేకపోవడంతో మాన్ హెూల్స్ అన్ని పొంగి పొర్లి రోడ్లపై మునిగి నీరు ప్రవహిస్తుందని , లేఔట్ లో ఏ రోడ్డు చూసినా గుంతల మయంగా మారిపోయాయని వివరించారు. కొత్తగా ఇల్లు నిర్మించుకున్న వారి ఇంటి నెంబర్లు (శాంతినగర్ కాలనీ, విజయపురి కాలనీ, రాఘవేంద్ర కాలనీ, సరస్వతి నగర్ కాలనీ) తదితర పక్క కాలనీల పేర్లతో అడ్రస్ లు వస్తున్నాయని అలా కాకుండా ఒకే కాలనీ ఉప్పల్ భగాయత్ పేరుతో అడ్రస్ వచ్చేలా చూడాలని కోరారు. లేఔట్ లో బాక్స్ క్రికెట్ గ్రౌండ్స్ లో క్రికెట్ పేరుతో అర్ధరాత్రి వరకు రోడ్లపై గొడవలు చేయటం గట్టిగా అరవడం వలన లేఔట్ లో నివసించే వారు రాత్రిపూట ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలియజేశారు . 433 ఎకరాల పెద్ద లేఅవుట్ కాబట్టి పారిశుద్ధ్య కార్మికులు, ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలన్నిటినీ తెలుసుకున్న జోనల్ కమిషనర్ లేఅవుట్ ఫైల్ ను సేకరించే ప్రతిపాదనను పూర్తిగా పరిశీలించి వీలైనంత త్వరలో సమస్యలన్నీటిపై దృష్టి పెట్టి తీర్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ సభ్యులు ఒక్కంటి శ్రీనివాసరావు, పిసాటి అంజిరెడ్డి, బొమ్మల సుధాకర్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ టి ఎక్స్ హాస్పిటల్స్ లో హిరాయామా డిసీజ్ రోగిపై విజయవంతమైన సర్జరీ






**-మరో మైలురాయి దాటిన టిఎక్స్ ఆసుపత్రి**

ఉప్పల్, జూలై 13( అగ్రనేత ): హైదరాబాద్ టిఎక్స్ ఆసుపత్రిలో హిరాయామా వ్యాధితో బాధపడుతున్న రోగికి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. అరుదైన న్యూరాలాజికల్ చికిత్స విధానాన్ని 1959లో కనుగొన్నారని, మరో సారి చికిత్స విజయవంతంగా నిర్వహించి మరో మైలు రాయి దాటినట్లు టిఎక్స్ ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆపీసర్ డా. శ్రీకాంత్ వోడ్నాల తెలిపారు. టిఎక్స్ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ నరేష్ కుమార్ గజ్జాల నేతృత్వంలో అనస్తి టిస్ట్ డా.సందీప్కుమార్, నిర్వహణ బృందం డాక్టర్ కీర్తికర రెడ్డి డాక్టర్ దీపక్ రాజ్ , రవీంద్రరెడ్డి సహకారంతో ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. సెర్వికల్ స్పైన్లో కాంప్రెషన్ తగ్గించేందుకు అధునిక పద్దతులు ఉపయోగించి సర్జరీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ హిరాయామా వ్యాధి చేతులు, మణికట్టు, కండరాల బలహీనతను కలిగించే పరిస్థితి ఉంటుందని, సాధారణంగా వయస్సుతో పురోగమిస్తుందని తెలిపారు. ముఖ్యంగా 20 ఏళ్ల వయస్సు ఉన్న పురుష లను ప్రభావితం చేస్తుందని, ప్రపంచ వ్యాప్తంగా ఈ హిరాయామా కేసులు తక్కువగా నివేధించబడ్డాయని తెలిపారు. అసియా దేశాలలో ఈ వ్యాధి ఎక్కు వగా ఉంటుందని తెలిపారు. రోగి లక్షణాలను తగ్గించడంతోపాటు, వ్యాధి మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా మరింత మెరుగైన చికిత్సలు అందించేందుకు వీలు ఉంటుందని తెలిపారు.

# రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి :కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు






రామంతాపూర్, జూలై 13( అగ్రనేత ): రామంతాపూర్ డివిజన్ అభివృద్ధిలో ముందంజలో ఉందని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం రామంతాపూర్ భరత్ నగర్ లో రూ. 75 లక్షల వ్యయం తో రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధిలో రామంతాపూర్ డివిజన్ అన్నీ డివిజన్ల కంటే ముందంజలో ఉంటుందని, దశలవారీగా ఇచ్చిన మాట ప్రకారం పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ అధికారులకు సూచించారు. భరత్ నగర్ వాసులకు ఇచ్చిన హామీని నెరవేర్చడం పట్ల కాలనీవాసులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎ.ఈ. శ్వేతా శ్రీ, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, శాగ రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఆకారపు అరుణ్ కుమార్ పటేల్







రామంతాపూర్, జూలై 13( అగ్రనేత) :తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా కె శివ సేనా రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ శివసేన రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డికి ఖడ్గం బహుకరించారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో యూత్ కాంగ్రెస్ కు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శివసేనారెడ్డి పదవికి న్యాయం చేకూరుస్తూ యువతకు, క్రీడాకారులకు సరియైన న్యాయం చేస్తారని పేర్కొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో అర్ధరాత్రి విస్తృత తనిఖీలు : సీఐ ఎలక్షన్ రెడ్డి





ఉప్పల్, జూలై 13( అగ్రనేత ): ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఉప్పల్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు వాహనాలను, అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేశారు. ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో భగాయత్ ప్రాంతాన్ని విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు . అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు . భగాయత్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు సీఐ ఎలక్షన్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఆకారపు అరుణ్ కుమార్ పటేల్





రామంతాపూర్, జూలై 13( అగ్రనేత) :తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా కె శివ సేనా రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ శివసేన రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డికి ఖడ్గం బహుకరించారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో యూత్ కాంగ్రెస్ కు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శివసేనారెడ్డి పదవికి న్యాయం చేకూరుస్తూ యు-



వతకు, క్రీడాకారులకు సరియైన న్యాయం చేస్తారని పేర్కొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రగ్స్ కు దూరంగా ఉండాలి :ఉప్పల్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ లక్ష్మీ మాధవి




ఉప్పల్, జూలై 13( అగ్రనేత ): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, మాదకద్రవ్యాల బారిన పడకుండా



జాగ్రత్తలు తీసుకోవాలని ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి సూచించారు. శనివారం రామంతాపూర్ బస్ స్టాప్ లో ట్రాఫిక్, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం తో పాటు, అపరాధ రుసుం చెల్లించవలసి వస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాప్తి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు. ట్రాఫిక్, యాంటీ డ్రగ్స్ పై విద్యాసంస్థల తో పాటు, ఆటో, లారీ, స్కూల్ బస్ డ్రైవర్ల కు అవగాహన కార్యక్రమాల్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సూర్య నాయక్, ఎస్ఐ లు మైపాల్ రెడ్డి, ఉదయ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ హత్య కేసును 12 గంటల్లో చేదించిన పోలీసులు..

# నిందితుడు అరెస్ట్

**-టిక టాక్, సోషల మిడియా ఆక్టివిటి వల్లె మధు స్మిత హత్య**

**- వివరాలను వెల్లడించిన ఏసిపి చక్రపాణి**

ఉప్పల్, జూలై 13 ( అగ్రనేత ): ఉప్పల్ పీఎస్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లో భార్యను చంపి పరారైన భర్త ప్రదీప్ ని 12 గంటలలో ఛేదించి పట్టుకున్నారు. టిక్ టాక్, సోషల్ మీడియా ఆక్టివిటే మధుస్మిత హత్యకు దారి తీసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం సాయంత్రం హత్య కేసుపై ఉప్పల్ లోని ఏసిపి కార్యాలయంలో ఏసిపి చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి తో కలిసి మీడియా సమావేశం లో వివరాలను వెల్లడించారు. ఉప్పల్ న్యూ భరత్ నగర్ లో శుక్రవారం ఉదయం ఒక ఇంట్లో గది నుండి దుర్వాసన



రావడంతో స్థానికులు 100 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటన స్థలానికి చేరుకొని గది తెరిచి చూడగా కుళ్ళిన స్థితిలో బస్తా సంచిలో మహిళా మృతదేహాన్ని గుర్తించారు. ఒరిస్సా కి చెందిన మధుస్మిత, ప్రదీప్ దంపతులు, న్యూ భరత్ నగర్ లో ఆరు నెలలుగా ఒక అద్దె ఇంట్లో ఉ ంటున్నారు. వీరికి 8 నెలల కూతురు ఉన్నది. ప్రదీప్ న్యూ భరత్ నగర్ లోని కోణార్క్ హెూటల్లో మాస్టర్ గా పనిచేస్తున్నాడు.గతంలో ఒరిస్సాలో ప్రదీప్ పై హరస్మెంట్ కేసు నమోదు అయింది. కేసు కాంప్రమైజ్ అయింది. మధుస్మిత టిక్ టాక్ చేస్తూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. సమయానికి



ప్రదీప్ కు ఫుడ్ వండి పెట్టకపోవడం, మధు స్మిత సోషల్ మీడియా యాక్టివిటీ ప్రవర్తన ప్రదీప్ కి అనుమానాన్ని కలిగించించి. అనుమానం కాస్త తరచు గొడవలు జరిగేవి.ఈనెల 7 ఆదివారం రాత్రి తలపై చపాతీ కర్ర తో కొట్టి, చీరతో మెడకు చుట్టి చంపి బస్తాసంచిలో కట్టి బాత్ రూమ్ లో వదిలి తన కూతుర్ని తీసుకోని వెళ్ళాడు.తన కూతుర్ని తీసుకోని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కి వెళ్లి గుర్తు తెలియని ప్యాసింజర్ కి తన కూతుర్ని ఇచ్చి ఇప్పుడే వస్తా కొంచం చూడండి అని చెప్పి అక్కడి పరార్ అయ్యారు.బేగంపేట్ లో ఉన్న తనకి తెలిసిన స్నేహితుడు వద్దకి వెళ్లి స్నేహితునితో పాటు ఒక ప్రయివేట్ హెూటల్ లో పనిచేస్తున్నాడు.ఉప్పల్ న్యూ భరత్ నగర్ లోని కోణార్క్ హెూటల్ యజమాని ఇచ్చిన సమాచారం మేరకు బేగంపేట్ లో ప్రదీప్ ని అరెస్టు చేసి నిందితుని డిమాండ్ కు తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫ్యాన్సీ దుకాణంలో అగ్నిప్రమాదం



గూడూరు, అగ్రనేత : గూడూరు పట్టణం కుమ్మరివీధి ప్రాంతంలో ఉన్న సూర్యా ఫ్యాన్సీ దుకాణంలో శనివారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకొంది. అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపిన వివరాలమేరకు.. ఉదయం 5:30 గంటల సమయంలో స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే చర్యలు చేపట్టామన్నారు. అయితే మంటలు మూడో అంతస్తువరకు వ్యాపించడం, దుకాణం లోపలినుండి ఇరుకుదారిలో పై అంతస్థులకు మెట్లు ఏర్పాటు చేసి ఉండటంతో కొంత సమస్య ఏర్పడిందన్నారు. గూడూరు, కోట, నాయుడుపేట నుండి మూడు అగ్నిమాపక వాహనాలతో గంటలపాటు శ్రమించి మంటలను అదుపు చేసామన్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చలరేగి ఉండవచ్చని దుకాణ యజమాని వేణుగోపాల్ తెలిపారన్నారు. ఫ్యాన్సీ సామగ్రితోపాటు మంటల ధాటికి భవనంకూడా దెబ్బతిని సుమారు కోటి రూపాయలవరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఘటనా స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పరశీలించారు. ప్రమాదానికిగల కారణాలను అధికారులను, దుకాణ యజమానిని అడిగి తెలుసుకున్నారు. అయితే ఫ్యాన్సీ దకాణం నిర్వహిస్తున్న భవనానికి అగ్నిమాపక శాఖ నుండి ఎటువంటి అనుమతులు లేవని గూడూరు అగ్నిమాపక శాఖ ఇంఛార్జ్ అధికారి డి. విజయకుమార్ తెలిపారు.

# ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంకు ఘనంగా సన్మానించిన యువ నాయకులు



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి : జహీరాబాద్గత ఐదు రోజుల క్రితం తెలంగాణ %ఎ% రాష్ట్ర ప్రభుత్వం 34 రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ గా నాగన్ గారి ప్రితం ను ఎన్నుకున్న సందర్భంగా శుక్రవారం నాడు ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కోహిర్ మండల యువ నాయకులు నాగన్ గారి సంపత్ కుమార్, సీనియర్ నాయకులు జంగంగారి సురేష్ బృందం పూలమాల శాలువకప్పి ఘనంగా సన్మానించి భవిషత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగన్ గారి ప్రితం కోహిర్ మండల యువ నాయకులు మున్న, సంపత్ కుమార్, సురేష్ ల యోగ క్షేమలు తెలుసుకొని త్వరలో అందరితో సమావేశం అవుతానని అన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారుడు జంగంగారి సురేష్, నాగరి గారి సంపత్ కుమార్, మున్న పిచారేగడి, తారసింగ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాగుల చంద్రశేఖర్ జన్మదిన వేడుకలో పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి: జహిరాబాద్ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారి సమక్షంలో వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి,కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాథోడ్ వినోద్ కుమార్, ఎండీ రియాజోద్దిన్, ఎండీ ఫకూర్,అనంత్ రామ్, భాస్కర్,అవినాష్,పాల్ రాజ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న గిడ్డంగుల శాఖ చైర్మన్ మరియు ఎమ్మెల్యేలు

ఖమ్మం అగ్రనేత: నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట శ్రీఉమామహేశ్వర స్వామి వారిని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుణ్ణి కోరుకున్నారు...వారితో పాటు వైరా టీపిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు,మోతుకూరి ధర్మారావు,ఉన్నం రాజశేఖర్, మంకెన వాసు,జెర్రిపోతుల అంజనీ,బి.రాజేష్,వీరాపురం రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..



# డ్రగ్స్ నిర్మూలనపై సీరియస్‌గా దృష్టి సారించాలి : సీఎం రేవంత్ రెడ్డి



కోసం పిల్లలకు సోషల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు సీఎం.పాఠశాలలు, కాలేజీల్లో సబ్జెక్ట్ నేర్పించడమే కాదు.. మోరల్ పోలీసింగ్ కూడా నేర్పించాలి. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించాం. స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది. పోలీసులకు సమాచారం చేరవేసేలా వ్యవస్థను తయారు చేసుకుంటే.. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసింది. డ్రగ్స్ పై ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది. మీ అన్నగా పిలుపునిస్తున్నా%ొ% డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి. ఉద్యమాల గడ్డ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. అన్ని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా.మోరల్ పోలీసింగ్‌తో అన్ని రకాల సమస్యలను ప

# అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే గిడ్డంగుల శాఖ చైర్మన్



ఖమ్మం అగ్రనేత: అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రిని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సందర్శించారు.వైరా లో 100 పడకల ఆసుపత్రి శాంక్షన్ కావడం తో దాని నిర్మాణం కోసం అచ్చంపేట లో నూతనంగా నిర్మించిన ఆసుపత్రిని సందర్శించి డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.దాని నమూనా లాగానే ఇక్కడ ఆసుపత్రి నిర్మించాలనే ఉద్దేశ్యం తోనే బిల్డింగ్ నిర్మాణాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. వైరా లో ఆసుపత్రి నిర్మించడం వల్ల ఖమ్మం వెళ్లే అవసరం ఉండదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వారిలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఉన్నారు...

# ఎంపీ సురేష్ షేట్కార్ కు సన్మానించిన నూతన సీడీసీ చైర్మన్ షాదుల్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 13 అగ్రనేత న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండల మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు షాదుల్ నూతన సిడిసి చైర్మన్ గా నియామకం అయిన సందర్భంగా శనివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ కు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ షాదుల్ కుమారులు అసిఫ్, ఫారూఖ్,ఆరిఫ్,తోసిఫ్,సోఫి రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశమంటే మట్టి మతం కాదు

ఖమ్మం అగ్రనేత: దేశమంటే మట్టి, మతం కాదు. గోకినేపల్లి వెంకటేశ్వర రావు, ఎ.ఐ.పి.కె.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. దేశమంటే మట్టి, మతంగా చూపించే పార్టీలు, ప్రజల మధ్య విభజన




రాజకీయాలు చేస్తున్నాయని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.వెంకటేశ్వర రావు అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర రాజకీయ తరగతులు జూలై 13,14 తేదీలలో మధిర పట్టణంలో ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు.దేశ జనాభాలో దాదాపు 35 శాతంగా ఉన్న యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపకుండా.. మద్యం, మతం, మాదక ద్రవ్యాల ఉచ్చులో బిగిస్తున్నారని, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి దేశభక్తుల స్ఫూర్తితో సమాజం గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత సంగం జెండా ఆవిష్కరణను పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కేవస్ ప్రదీప్ ఆవిష్కరణ చేయగ, అమరవీల సంతాపాన్ని పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. అజయ్ ప్రవేశపెట్టగా సభ్యులు రెండు నిమిషాలు మౌనంతో సంతాపం ప్రకటించారు. శాస్త్రీయ విజ్ఞానం జీవన విధానంలో భాగం కావాలి ఎం . హన్మేష్ గ్రహాంతరాల్లో విహరించే విజ్ఞానం పెంపోదు తున్నా మనుషుల మధ్య మూఢచారాలు, ఆశాస్త్రీయ భావాలు అడ్డు గోడలుగా మారాయన్నారు పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం. హన్మేష్. పి.వై.ఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులలో 'శాస్త్రీయ విజ్ఞానం ' అంశంపై ఆయన మాట్లాడారు. పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ అధ్యక్షత వహించారు. శాస్త్రీయ ఆలోచనలు మనిషి జీవన విధానంలో భాగం కావాలని, అందులో యువత పాత్ర కీలకమైనదని అభిప్రాయం వెలిబుచ్చారు. సమాజంలో గూడు కట్టుకున్న మూఢచారాలు మనుషుల మధ్య చిచ్చు పెట్టె శక్తులకు అనుకూలంగా మారుతున్నాయని, యువత వీటిపట్ల క్రియాశీలంగా ఉండి చైతన్య పెంపోందించాల్సిన భాద్యత ఉందన్నారు. ఏ దేశంలో లేని కుల వ్యవస్థ భారత దేశ ప్రత్యేక లక్షణమన్నారు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.జి. రాంచందర్. పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం రవికుమార్ అధ్యక్షత వహించగా కులం – మతం' అంశంపై రామచందర్ మాట్లాడారు. నిచ్చెన మెట్ల లాంటి కుల వ్యవస్థ సమాజానికి పట్టిన చీడ లాంటిది అన్నారు. కులం పేరుతో మతం పేరుతో దేశం నిత్యం అణగారిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. కుల మతాలు లేని సమాజం కోసం యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సి.వై పుల్లయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మధిర డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు, పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్, సహాయ కార్యదర్శి ఎన్.వి రాకేష్, కోశాధికారి వాసం బుచ్చిరాజు, జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె. భరత్, మందా సురేష్, కురుసా రామకృష్ణ, గణేష్, భూషణవేణి కృష్ణ, అనీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల కోసం వినతి పత్రం అందించిన డిసిసిబి డైరెక్టర్ మేకల



మల్లీబాబు ఖమ్మం అగ్రనేత :కామేపల్లి మండలంలోని సమస్యల పరిష్కారం కొరకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం ఇచ్చిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కామేపల్లి మండలంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిసిసిబి డైరెక్టర్ కామేపల్లి మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కామేపల్లి మండలం లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఉన్నట్లుగా కోరం కనకయ్య ఇల్లందు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప గత ఐదు సంవత్సరముల నుండి ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగలేదని,వివరించారు. రెగ్యులర్ ఎంఈఓ లేదని, రెగ్యులర్ పశు వైద్యులు లేరని, వారిని వెంటనే నియమించాలని కోరారు. కామేపల్లి లో బీసీ బాలికల వసతి గృహం నిరుపయోగంగా ఉన్నదని,దానిని ఏదైనా ప్రభుత్వ శాఖకు అప్పగించి, ఫర్నిచర్ సామాగ్రిని కాపాడాలని, ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం అందించాలని, మండల కేంద్రంలో ఒకరే ఆర్ఐ ఉండటం వలన రైతులకు ఇబ్బంది అవుతుందని, మరొక. ఆర్ ఐ ని నియమించాలని, కామేపల్లి లోని శాఖ గ్రంథాలయం కు మరమ్మతులు చేపట్టాలని, మండలంలో ప్రత్యేక ఎక్సైజ్ స్టేషన్ ని ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం లింగాలలో అద్దె భవనంలో ఉంటున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి శాశ్వత భవనాన్నిఏర్పాటు చేయాలని, 2018లో ముచ్చర్ల లో నిర్మించ బడి, నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ గృహాలని అర్హులైన పేదలకు కేటాయించాలని, సరిగా విధులు నిర్వర్తించని ఉద్యాన, మత్స్య, ఐటీడీఏ, రెవిన్యూ తదితర శాఖల ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని,ఖమ్మం నుండి కామేపల్లి మీదుగా ఇల్లందుకు, అదేవిధంగా ఇల్లందు డిపో నుండి కామేపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, కామేపల్లి పేరుపై ఖమ్మంలో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహాన్ని తిరిగి పునరుద్ధరించాలని, తదితర సమస్యలు ఉ ఒడటం వలన రైతులు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, అదేవిధంగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు గతంలో చేపట్టిన విధంగా తిరిగి ఎమ్మెల్యేగా ఎన్నికైన కోరం కనకయ్య చర్యలు చేపట్టాలని మల్లి బాబు యాదవ్ చేసిన విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ వై ఆర్ కె శిబిరం సేవలు అభినందనీయం




ఖమ్మం అగ్రనేత :డాక్టర్ వై ఆర్ కె వైద్య శిబిరం సేవల అభినందనీయం గుండాల కృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన%ం మ్మం త్రీ టౌన్ / డాక్టర్ వై ఆర్ కె వైద్య శిబిరం వారు అందిస్తున్న ప్రజా వైద్య సేవలు అభినందనీయమని ఖమ్మం వ్యవసా-య మార్కెట్ మాజీ చైర్మన్, %ూఎ్ఓ%, టి ఆర్ జె సి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ (ఆర్ జె సి కృష్ణ) అన్నారు. ఈరోజు స్థానిక గుమస్తాల సంఘం భవనంలో జరిగిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి ముఖ్య వక్తగా మాట్లాడుతూ ప్రజా వైద్యులు గా పేరు ఉన్న డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి గారి పేరు మీద గత ఐదు సంవత్సరాల నుండి వైద్య శిబిరం నిర్వహించడం పేద మధ్య తరగతి ప్రజలకు అతి తక్కువ ధరలకు మందులను అందించడం చాలా మంచి పనిని ఆయన అన్నారు ఎన్నో వ్యయ ప్రయోజనాలను ఓర్చి కరోనా కష్ట కష్టకాలంలో సైతం వైద్య శిబిరం వాలంటీర్లు కూడా వైద్య సేవలు అందించారని కొనియాడారు ప్రజలు నిరంతరం వైద్య శిబిరాన్ని వినియోగించుకుంటూ వైద్యుల సలహాలు మేరకు మందులు వాడాలని ఆయన సూచించారు వాయమ నియమాలు పాటిస్తూ మంచి ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని ప్రజలను ఆయన కోరారు ఈ సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు పేర్ల హర్ష తేజ మాట్లాడుతూ ప్రజలు ఒత్తిడికి గురి కాకుండా జీవన విధానాన్ని కొనసాగించాలని అప్పుడే గుండె సంబంధించి వ్యాధులు రావని తెలిపారు మంచి ఆహారాన్ని తీసుకోవడం మంచి వ్యాయామం చేయడం ద్వారా వైద్యుల సలహాల మేరకు క్రమ తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు అని అన్నారు. ఈ సభకు రిటైర్డ్ ఆర్జెడి యాదాల చార్లెస్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్రనాథ్ గారు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు గారు, క్యూర్ హాస్పిటల్ డైరెక్టర్ ఎం.డి పాషా గారు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ గారు, ప్రముఖ డాక్టర్ రాధాకృష్ణ గారు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్ గారు, శరత్ మాక్స్ విజన్ డాక్టర్ శ్రీకాంత్ గారు, సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు గారు, బండారు రమేష్ గారు, డాక్టర్లు పి సుబ్బారావు గారు, కేయూ భాస్కర్ గారు, వెంకటేశ్వర్లు గారు నాగేశ్వరావు గారు సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు గారు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య గారు, ఐద్వా త్రీ టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగ సులోచన గారు, శీలం వీరబాబు గారు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణం రాజీనామాచేయాలి



కూసుమంచి అగ్రనేత: కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణం రాజీనామా చేయాలి. నీట్ అక్రమాల వల్ల విద్యార్థి లోకానికి తీవ్ర నష్టం. జిల్లా కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ బోయిన వేణు. నేలకొండపల్లి (న్యూస్ తెలంగాణ) జులై 13 శనివారం జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ నిర్వహించిన నీట్ పరీక్షలో అక్రమాలు అవినీతి వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణం రాజీనామా చేయాలని నీట్ పరీక్షలలో జరిగిన అక్రమాలపై లోతైన విచారణ చేసి దోషులను శిక్షించాలని జిల్లా కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ బోయిన వేణు నేకొండపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను అక్రమంగా డబ్బులు సంపాదించే వ్యాపార సంస్థగా మార్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను జాతీయ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ పలు ఆందోళనలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకం చేస్తూ బిజెపి పాలిత రాష్ట్రాలు వ్యవహరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి ప్రభుత్వం తన నైతికతను పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# జిల్లా కోర్టు జిపి గా పదవి బాధ్యతలు చేపట్టిన



వైద్యనాథ్ పాటిల్ కు అభినందనలు తెలిపిన.. జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ అగ్రనేత న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ స్వగృహంలో జిల్లా కోర్టు (జీపి)గా వైజనాథ్ పాటిల్ గారు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తు శాలువాతో సన్మానించారు.అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖేఢ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, న్యాయవాది బస్వారాజ్ పటేల్,చంద్రకాంత్ పటేల్, ఖేఢ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, సిర్గాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనీష్ పటేల్,మాజీ సర్పంచ్ బోరంచ గ్రామానికి చెందిన నారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పైకి కేజీవీల్స్ తో వస్తే కఠిన చర్యలు తప్పవు స్థానిక ఎస్ఐ వెంకట్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 13 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండల పరిధిలోని బీట్ రోడ్డుపై పై కేజీవీల్స్ తోటి నడిపిస్తే రోడ్డు దెబ్బ తినడం జరిగిందని తర్వాత రోడ్డు గుత్తులుగా మారి వాహనాలు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. అనంతరం ఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. ఇంకా నుండి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులకు రోడ్డు పైకి కేజీవీల్స్ తో వచ్చినపుడు పట్టీలు వేసుకొని నడపాలని విజ్ఞప్తి చేశారు.ఎవరైనా అలాగే నడిపిస్తే ట్రాక్టర్ ను సీజ్ చేసి చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకట్ రెడ్డి సూచించారు.

# బాధితురాలికి ఎల్ఓసి మంజూరు



ఆర్మూర్ జులై 13, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్:ఆర్మూర్ పట్టణానికి చెందిన జూల హిందూజా బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో వారికి శాస్త్ర చికిత్స అవసరమని వైద్యులు తెలపడంతో వారి భర్త కిరణ్ కుమార్ ఆర్థిక స్తోమత అంతగా లేకపోవడంతో వారు స్థానిక వార్డు కౌన్సిలర్ కొంతం మంజుల మురళీధర్ కి ఫోన్ చేసి విషయం తెలుపగానే ఆయన స్పందించి వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి చెరవానిలో మాట్లాడుతూ శస్త్ర చికిత్స గురించి తెలుపగానే ఆయన వెంటనే స్పందించి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా %ూజ% 2,50,000 రూపాయలు ఇప్పించడం జరిగింది. అలాగే బాధితురాలి ఆరోగ్య పరిస్థితితుల గురించి తెలుసుకొని ఆపరేషన్ విజయవంతంగా చేయించడం జరిగింది. ఈ విషయంపై సి ఎం రేవంత్ రెడ్డికి మరియు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజక వర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మరియు కొంతం మురళీధర్ ప్రత్యేక చొరవ చూపినందుకు వారికి కృతజ్ఞతలు తెలపటం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ సురేష్ షేట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 13 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ రవి సోదరుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారికి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ రావు పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పురంజన్, సిద్దారెడ్డి, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co